# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 07, జనవరి 2024 | పేజీలు: 04


### కార్యకర్తలే కాంగ్రెస్‌కి పట్టుగొమ్మలు: ఎమ్మెల్యే మేఘారెడ్డి



వివరాలు 2లో..

# క్రీడలు స్నేహాన్ని చిగురింపజేస్తాయి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్
- జిల్లా పోలీసు మైదానంలో 'జన మైత్రి' క్రీడలు ప్రారంభం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్‌న్యూస్-జనవరి 06:**

క్రీడలు స్నేహాన్ని మరింత చిగురింపజేస్తాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం మైదానంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోలీసుశాఖ ఆధ్వర్యంలో "జన మైత్రి" పేరుతో క్రీడా పోటీలను నిర్వహించారు. క్రీడల ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పి రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ మిగతా 2లో..





### సిఎం రేవంత్, యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి చిత్రపటాలకు

# నాయకుల పాలాభిషేకం



**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, మచ్చ శ్రావణ్ రాయపర్తి:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డుల జారి, భూమిలేని వ్యవసాయ కూలీలకు (ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) సంవత్సరానికి 12 వేల రూ' పథకాలను జనవరి 26 నుండి ప్రారంభిస్తామని చెప్పిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే యశస్విని మిగతా 2లో..



### ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు, రంగాపూర్ జాతర

## ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

- అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ

2వ పేజీలో..





# క్రీడలు స్నేహాన్ని చిగురింపజేస్తాయి

(మొదటిపేజీ తరువాయి..)

లు హాజరయ్యారు. అనంతరం శాంతికి శుభ సూచకంగా పావురాలను, బెలూన్లను గాలిలోకి వదిలిన తర్వాత టాస్ వేసి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి, కాసేపు క్రికెట్ బాటింగ్, వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ పోలీసులకు ప్రజలకు మధ్యలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పరిచేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయని చెప్పారు. సెలవులు వచ్చినప్పుడు యువత ఇతర పోకడలకు పోకుండా క్రీడలను ఆడాలన్నారు. డయాబెటిస్, రక్తపోటు వంటి వ్యాధులను చేరకుండా ఉంచేందుకు క్రీడలు ఉపయోగపడతాయని చెప్పారు. ప్రజలు ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాలుపంచుకోవాలని, ఎస్పీ కార్యాలయ మైదానంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ పోలీసులంటే ప్రజలు భయం వీడాలని, సాధారణ ప్రజల పట్ల పోలీసులు స్నేహపూర్వకంగా వ్యవహరిస్తారని చెప్పారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించ వచ్చని, ప్రజల్లో భయం పోగొట్టేందుకే ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా నేరాల కట్టడిలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరా రెడ్డి, డిఎస్పీ లు వెంకటేశ్వరా రావ్, ఉమా మహేశ్వర రావ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, పోలీసులు, క్రీడాకారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు, రంగాపూర్
# జాతర ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి

- అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 6:**



నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట మండలం రంగాపూర్ జాతర సందర్భంగా అన్ని చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధికారులకు సూచించారు. హిందూ ముస్లింలు నిర్వహించే గంధం ,ప్రభ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు చేయడంతో పాటు..జాతరకు సంబంధించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాబ్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈనెల 15 నుండి 22 వరకు జరిగే రంగాపూర్ జాతరకు వచ్చే భక్తులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి సౌకర్యం, రవాణా ట్రాఫిక్, టాయిలెట్స్ మొదలైనవి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, డిఎస్పి శ్రీనివాసులు, ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బి మాధవరెడ్డి, దర్గా కమిటీ చైర్మన్ మహ్మద్ రఫీ , సిఐ రవీందర్, ఎస్సైలు రంగాపూర్ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ నాయకులు, రంగాపూర్ గ్రామ దర్గా తండా నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే కాంగ్రెస్‌కి పట్టు గొమ్మలు

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టు గొమ్మలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. పెద్దమందడి మండలం బుగ్గపల్లి తాండలో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు నిరుపేదలందరికీ ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి, రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్ స్థానిక నాయకుడు గోపాల్ నాయక్, గట్టు యాదవ్, టైలర్ రవి, రాఘవేందర్, బాలు, మంగ్యనాయక్, భీమ్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రేవంత్, యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి చిత్రపటాలకు నాయకుల పాలాభిషేకం

(మొదటిపేజీ తరువాయి..)

రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి చిత్రపటానికి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నింటిని కూడా ప్రజలకు చేరే విధంగా కార్యక్రమాలను చేపడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు ఇలాంటి ప్రజా ఆమోదయోగ్యమైన పథకాలను ఎవరు ప్రవేశ పెట్టలేరని, ప్రజాపాలనలో పథకాలను అమలు చేస్తున్న ఘనత ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాత్రమే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచర్యులు రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్ డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సు కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్

**నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు, జనవరి 06**

పెద్ద వంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశా ఓంట్టిన రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ సంబరాలు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా ఈ రోజు పెద్దవంగర మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలభిషేకం చేసి ప్రజలకు రైతులకు కార్యకర్తలకు స్వీట్లు పంచి, బాణా సంచ పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గోపాల్ నాయక్. ముత్యాల పూర్ణచందర్. నాయకులు తోటకూరి శ్రీనివాస్. దాసరి శ్రీనివాస్. దుంపల శ్యామ్. అన్నపురం శ్రీనివాస్. జాటోత్ వెంకన్న. నెహ్రూ నాయక్. సతీష్. వేణు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల అరెస్ట్

**-నాలుగు లక్షల విలువగల మొబైల్స్, బైక్స్ స్వాధీనం.**

**-విలేకరుల సమావేశంలో వెల్లడించిన జిల్లా ఎస్పి రావుల గిరిధర్.**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ఈజీ మనీ కి అలవాటు పడిన ఏడుగురు సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ క్రైమ్ టీం, డిసిఆర్బికి చెందిన పోలీసు అధికారులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వనపర్తి పట్టణానికి చెందిన తొగుట రాజు అనే వ్యక్తికి సైబర్ నేరగాళ్లు డిసెంబర్ 17న ఫోన్ చేసి ధని యాప్ ద్వారా మీకు లోన్ మంజూరు అయ్యిందని నమ్మించి 15,710 ప్రాసెసింగ్ ఫీజు కింద డబ్బులు ట్రాన్స్ఫర్ చేయించుకున్నారు. ఆ తర్వాత నేరగాళ్ల నుంచి మోసపోయినట్లు గుర్తించిన తొగుట రాజు అదే నెల 21న వనపర్తి పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సైబర్ నేరగాళ్ల నుండి మోసపోయిన ఉదంతాన్ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలోనే గోపాల్పేట మండలం మున్నూరు గ్రామానికి చెందిన సోడే కృష్ణకుమార్, కొత్త ఆంజనేయులు, జనంపల్లి నితీష్ కుమార్ రెడ్డి, సోడే భాను,వనపర్తి గాంధీనగర్ కు చెందిన ఆగు పోగు మహేష్, పానగల్ మండలం మల్లాయి పల్లి గ్రామానికి చెందిన దోశల నవీన్ కుమార్ రెడ్డి, గద్వాల పట్టణానికి చెందిన మోరెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డిలు సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించి సోమవారం అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. కాగా నిందితులు అందించిన సమాచారం మేరకు కోల్ కతా, ఢిల్లీ, పాట్నాలలో ఉంటూ అంకిత్, రాహుల్, పంకజ్ అనే పేరు మోసిన సైబర్ నేరగాళ్ల సూచనల మేరకు సైబర్ నేరాలకు పాల్పడి విలాసవంతమైన జీవితం గడిపారని ఆయన వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు పదివేల నుంచి 15 వేల మందికి ఫోన్ చేసి మోసగించాలని పన్నాగం పన్నినప్పటికీ కేవలం 1000 మందికి ఫోన్ చేసి యాప్ ద్వారా రెండు కోట్లు దోచినట్లు విచారణలో తెలిపారని చెప్పారు. ఇప్పటికీ రెండు కోట్ల దాకా దోచినప్పటికీ సాంకేతిక పరిజ్ఞాన వినియోగానికి అధిక ఖర్చులు అవుతాయని రాహుల్ పంకజ్ అంకిత్ లు నేరస్థుల నుండి ఒక కోటి 50 లక్షలు తీసుకొని కేవలం వారికి 50 లక్షలు ఇచ్చినట్లు వారు వెల్లడించారని తెలిపారు. కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం డిసిఆర్బి ఎస్ఐ రవి ప్రకాష్ సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ నగేష్ సత్యం విజయ్ లను జిల్లా ఎస్పీ గిరిధర్ అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి వీరారెడ్డి డిఎస్పి వెంకటేశ్వరరావు సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వర రావు స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్ వనపర్తి సిఐ కృష్ణ పట్టణ ఎస్ఐ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి, ఆర్టీవో మానస**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**





ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, సహా ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి, ఆర్టీవో మానస లు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాల సందర్భంగా అధికారుల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నెలను జాతీయ రోడ్డు భద్రత మాసంగా ప్రకటించిన నేపథ్యంలో, ప్రతిరోజు రోడ్డు భద్రతపై విభిన్న అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడమే కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. మనిషి జీవితం అనేది చాలా విలువైనదని హెల్మెట్ ధరించడం ద్వారా జీవితాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు.

**జనవరి 8వ తేదీన బైక్ ర్యాలీ**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 8వ తేదీన ఐడిఓసి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాలీలో, అధికారులు, యువత, ప్రజలు హెల్మెట్ ధరించి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరణ

**సంగారెడ్డి జిల్లా, నేటి ఫోకస్ న్యూస్:**

ఈరోజు06-01-2025, సోమవారం సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు కొప్పేరి వెంకట హరి హర కిషన్ అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరి క్రాంతి గారు సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

తదుపరి జిల్లా వెంకబడిన తరగతుల అధికారి జగదీశ్ ను కలిసి క్యాలెండరు ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గొంట్యాల పండరి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క రాఘవులు, జిల్లా ముఖ్య సలహాదారు యాగ్ని మురళి,కోశాధికారి పోల పుండరీకం, కార్యదర్శులు బిజ్జ రాములు, సోమ రమేష్, అన్నలదేశి హన్మండ్లు, సంగారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గజేంద్రుల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి, కలివేముల సత్యనారాయణ, పట్టణ కోశాధికారి ఇమ్మడి శ్రీనివాస్, ఆర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ లెవెల్ టైక్వాడో ఛాంపియన్షిప్ మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచిన గిరిజన విద్యార్థులు



**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 6**

హైదరాబాద్ జీడిమెట్లలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ లెవెల్ కరాటే కొంపు టైక్వాడో ఛాంపియన్షిప్ 2025 లో ఆదివారం రోజున జరిగిన పోటీల్లో నాగర్ కర్నూలు జిల్లా బల్మూర్ మండలం బాణాల గ్రామంలోని ప్రభుత్వ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచారు అందులో భాగంగా 8వ తరగతి విద్యార్థులైన చరణ్ గణేష్ మొదటి స్థానంలో బహుమతులు గెలుపొందగా జగన్ గణేష్ కుమార్ ఆంజనేయులు ద్వితీయ స్థానంలో బహుమతులు గెలపొందడం జరిగినది. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుమావత్ తిరుపతయ్య మరియు కరాటే మాస్టర్ నాగరాజు ఉపాధ్యాయ బృందం సహకారముతో విద్యార్థులకు ఈ ఈ పోటీల్లో పాల్గొనేందుకు అదేవిధంగా హైదరాబాద్ వెళ్లటానికి ప్రోత్సహించారు. అదేవిధంగా నేషనల్ లెవెల్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాలకు ఎంతో గుర్తింపు తెచ్చారని ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ప్రతి ఒక్క కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డుమావత్ తిరుపతయ్య, పాఠశాల ఉపాధ్యాయులు అదేవిధంగా కరాటే మాస్టర్ నాగరాజు, నాలుగో తరగతి సిబ్బంది డైలీ వేర్ వర్కర్ అందరూ విద్యార్థులకు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లా డుతూ విద్యార్థులు రాబోయే రోజుల్లో ఎలాంటి ప్రతిఫలం మరెన్నో కనబరిచి కరాటే అనే ఆత్మ రక్షణలో భాగంగా ఉండాలని దీనిని వేరే రకంగా ఉపయోగించకూడదని సూచనలు చేయడం జరిగినది.

# ప్రజావాణిలో ప్రజల వినతులు తీసుకొని పరిష్కరించుటకు కృషి

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి మిరియాల నాగేశ్వరరావు ఎర్రుపాలెం మండలం**



ఈరోజు అనగా 61 2025 సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వినతులు తీసుకొని పరిష్కరించుటకు కృషి చేస్తామని కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించిన ఎర్రుపాలెం మండల అధికారులు కొన్ని సమస్యలు మళ్లీ సోమవారం జరిగే పరిష్కారము చేయగలమని తెలిపినారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి శ్రీమతి ఉషా శారద గారు మండల అభివృద్ధి అధికారి ఆ రైలు ఎంపీఓలు వెలుగు ఆఫీసర్ ఏపీవో గారు ఐ సి డి ఎస్ నుంచి ఏ సి డిపో గారు కృష్ణ శ్రీ గారు మరియు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు

# ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్..
# రైతులను కూడా మోసం చేసింది

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి



రాయపర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, ఎన్నికల ముందు రైతు భరోసా 15000 రూపాయలు ఇస్తా అని ఇప్పుడు 12000 రూపాయలు ఇస్తా అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిన సందర్భంగా, రైతాంగానికి సంగిభావంగా ఈ రోజు రాయపర్తి మండల కేంద్రంలోని ఖమ్మం - వరంగల్ జాతీయ రహదారి పైన మహాధర్నా చేపట్టారు ఈ ధర్నా కార్యక్రమంలో రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,లి మాజీ రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధులి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్,లి మండల పార్టీ సహాయ కార్యదర్శి రామారావు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, కోలన్ పల్లి సొసైటీ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,లి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ %ూాజూ% డైరెక్టర్ గబ్బేట యాకయ్య, మాజీ సర్పంచ్ లు కొదటి దయాకర్, భద్రు నాయక్, సుధాకర్ రెడ్డి, జగన్, దేదావత్ వెంకన్న , మండల పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, కంది ప్రభాకర్, భాషబోయిన సుధాకర్, పున్నమయ్య, చిప్ప శ్రీనివాస్, ఊళ్లేంగాల సుధాకర్, ఎల్లస్వామి, చందు నాయక్, జగన్, రవి నాయక్, మైస వెంకటేశం, కుందూరు యాదగిరి రెడ్డి, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, శ్రీనివాస్,లి యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజల సమస్యల పరిష్కారానికి వికాస్ నీతి యాప్



## మల్కాజ్ గిరి అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 06:



ప్రజా సమస్యలను ప్రణాళిక బద్ధంగా, సకాలంలో సమస్యల పరిష్కారానికై నూతనంగా వికాస్ నీతి యాప్ ను, మల్కాజ్ గిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. మల్కాజ్ గిరి ప్రజలకు మరింత చేరువయ్యేందుకు వారి సమస్యలను పరిష్కరించే క్రమంలో నూతన యాప్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ యాప్ ను రూపొందించినట్లు ప్రతి ఒక్కరికి సులభంగా అవగాహన వచ్చేలా టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్కాజ్ గిరి నియోజకవర్గంలో అధికారపక్షంలో ఉన్న నాయకుడు అభివృద్ధికి అడ్డుపడుతున్నాడని ఆరోపించారు. మల్కాజ్ గిరి ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తూ పోరాటాలు చేస్తున్నప్పటికీ స్థానికంగా అధికారుల వ్యవహారి శైలి సరిగా లేదని ఆరోపణలు చేశారు. స్థానికంగా ఉండే అన్ని శాఖల అధికారుల నుండి సహాయ సహకారాలు కొరవడినట్లు తెలిపారు. అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే ప్రజలకు నష్టం చేకూర్చిన వాళ్ళం అవుతామని కలిసే పని చేసుకుంటూ ప్రజల సమస్యలను తీర్చేందుకు కృషి చేద్దామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. ఓవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్చార్జి మంత్రులు నిధుల విషయంలో సానుకూలంగా ఉన్నప్పటికీ అధికారుల వైఖరి మాత్రం ప్రతికూలంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పలు శాఖలకు చెందిన అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ అవినీతిని ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో ప్రజల కోసం మరిన్ని పోరాటాలు చేసి మల్కాజ్ గిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజిరెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) జనవరి 6

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు పట్టణం కొల్లూరు గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కొల్లూరు లో రాజు గౌడ్ స్వామి అయ్యప్ప పడిపూజ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



డాక్టర్ సి అంజి రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి, జి మల్లేష్, లక్ష్మణ్ గౌడ్, శేఖర్ గౌడ్ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 06:



బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని యువతి అదృశ్యం. వివరాలోకి వెళ్తే, మేడ్చల్ జిల్లాకు చెందిన నల్లోల రేణుక తన కూతురు లిఖిత ( 22 ). సుఫియా అనే వ్యక్తి ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని పేట్ బషీర్ బాగ్ పోలీస్ స్టేషన్ లోని వారి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. బోయిన్ పల్లి లోని బంధువుల ఇంటికి పంపించారు. ఆదివారం ఇంటి నుండి బయటకు వెళ్లిన లిఖిత తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు.

# ఈనెల 12, 13 తేదీల్లో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ నెల 12, 13వ తేదీల్లో వనపర్తిలో చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బసవప్రభు, కన్వీనర్ వేణుగోపాల్, కో కన్వీనర్ టిపి కృష్ణయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా చెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.... అండర్ 9, అండర్ 11, అండర్ 13 విభాగాలతో పాటుగా ఆల్ కేటగిరి విభాగంలోనూ పురుషులు, మహిళలకు చెస్ పోటీలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. చెస్ పోటీలకు చెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్ హాజరుకానున్నట్లు వివరించారు. ప్రతి విభాగంలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతితో పాటుగా ట్రోఫీ అందజేయబడుతుందని,, ఆల్ కేటగిరీ విభాగంలో ఐదు బహుమతులు మిగతా విభాగాల్లో మూడు బహుమతులతో పాటుగా నగదు పురస్కారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ ప్రతినిధులు సత్యనారాయణ, రాములు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు అండగా ఉంటా -ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



వనపర్తి నియోజకవర్గంలో విధులు నిర్వహించే విద్యుత్ ఉద్యోగులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం 1104 యూనియన్ కు చెందిన 2025 క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1104 యూనియన్ కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో 1104 యూనియన్ రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ. వెంకటేశ్వర్లు, బాల ప్రతాప్ యూనియన్ సర్కిల్ ముఖ్య కార్యవర్గ సభ్యులు రవికుమార్ బాలరాజు నరసింహ అనంతరామ శర్మ ఎస్ కే పర్వీన్ కుసుమ రాణి అంజి బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి6

ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంది. ఎలక్ట్రికల్ వెహికల్ తయారీకి అనుమతి ఇవ్వాలి. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నాను. మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి



చేస్తున్నా. రీజనల్ రైలు కూడా అవసరం ఉంది. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నా. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సాకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలి. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుంది. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. 1 ట్రిలియన్ ఎకానమీ కాంట్రిబ్యూట్ చేసేందుకు మాకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జనవరి 7 నుంచి సికింద్రాబాద్–సిర్పూర్ కాగజ్‌నగర్– సికింద్రాబాద్ (12757–12758), గుంటూరు– సికింద్రాబాద్–గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201–17202), సికింద్రాబాద్– సిర్పూర్ కాగజ్‌నగర్– సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233–17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603–12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్– సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589–12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

# బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది : కేటీఆర్

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి6

గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా–ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వ్‌లో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.





## ఎంజిబిఎస్ నుంచి చంద్రాయణగుట్టకు మెట్రో

**పాతబస్తీ నిర్వాసితులకు పరిహారం అందచేత**

**ఎండి ఎన్వీఎస్ రెడ్డితో కలసి అందించిన ఓవైసీ**

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి6

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైలు భూ నిర్వాసితులకు హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. రూ.741 కోట్ల వ్యయంతో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మేర మెట్రో లైను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లలో మెట్రో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మెట్రో నిర్మాణంలో జర్మన్ సాంకేతికత వినియోగిస్తామని చెప్పారు. భూ నిర్వాసితులకు గజానికి రూ. 81వేల పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపారు. తొలుత సోమవారం 40 మందికి చెక్కుల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మొదటి దశలోనే పూర్తి చేయాల్సి ఉండగా.. ఆస్తుల సేకరణ, అలైన్‌మెంట్ వివాదాలతో పదేళ్లుగా నిలిచిపోయింది. దీంతో రెండో దశలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైన రైట్ ఆఫ్ వే కోసం ముందుగా రహదారులు విస్తరించాలి. సర్వే చేపట్టగా 1100 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి భూసేకరణ నోటిఫికేషన్లు విడతల వారీగా జారీ చేశారు. చదరపు గజానికి రూ.81 వేలుగా పరిహారం ఇవ్వడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారు.

## పెరుగుతున్న హెచ్‌ఎంపీవీ కేసులు

న్యూఢిల్లీ, ,నేటి ఫోకస్ న్యూస్ జనవరి6

భారత్‌లో హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే కర్ణాటక రాజధాని బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు వైరస్ పాజిటివ్‌గా తేలిన విషయం తెలిసిందే. తాజాగా గుజరాత్ రాష్ట్రంలో మరో కేసు బయటపడింది. రెండు నెలల చిన్నారికి వైరస్ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆ శిశువు అహ్మదాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. శిశువు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబానికి రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్‌గా తెలిసింది. తాజా కేసుతో భారత్‌లో మొత్తం హెచ్‌ఎమ్‌పీవీ కేసుల సంఖ్య మూడుకు చేరింది. అంతకుముందు బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు వైరస్ సోకినట్లు తేలిన విషయం తెలిసిందే. మూడు కేసుల్లో వైరస్ సోకిన పిల్లల కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన హిస్టరీ లేదు. అయినప్పటికీ వైరస్ బారినపడటం ఆందోళన కలిగిస్తోంది.

## తప్పుడు ఎత్తిచూపితే జైలుకు పంపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం : కవిత

ఆదిలాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి6

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు పనులను నిలదీస్తే అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపుతుందని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మంగళవారం జిల్లాలోని ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఆసిఫాబాద్‌లోని దేవునిగూడ గ్రామంలోని ఆదివాసీ గోండు అక్కా చెల్లెళ్ళతో ఎమ్మెల్సీ కవిత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు చూపించిన ఆప్యాయతకు, అభిమానానికి కవిత హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. ప్రజల తరఫున ఎవరు తమ గళం వినిపించినా ప్రభుత్వం వారిపై తప్పుడు



కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నదని ఆమె మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రేవంత్ సర్కారు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నదని, అందుకే ఆయనపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.12 వేలకు తగ్గించి రైతులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందని కవిత విమర్శించారు.

## త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం : ప్రధాని మోదీ



హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి6

భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్యస్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.



## కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి6

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇవ్వాలని ఏసీబీ నిర్ణయించినట్లు సమాచారం. నోటీసులు ఇచ్చి విచారించాలని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. న్యాయవాది సమక్షంలో విచారణ చేయాలని కేటీఆర్ కోరుతున్నారు. ఇప్పటికే కేటీఆర్ క్వాష్ పిటిషన్ తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష పూరితంగా అక్రమకేసు బనాయించిన విషయం తెలిసిందే. విచారణ నిమిత్తం రావాలంటూ ఏసీబీ అధికారులు కేటీఆర్‌కు నోటీలు జారీచేశారు. ఇందులో భాగంగా న్యాయవాదులతో కలిసి ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. అంతకుముందు నందినగర్‌లోని తన నివాసంలో న్యాయవాదులతో చర్చించారు. అనంతరం వారితో కలిసి ఏసీబీ ఆఫీస్‌కు బయల్దేరారు. అయితే ఏసీబీ కార్యాలయం వద్ద కేటీఆర్ కారును పోలీసులు అడ్డుకున్నారు. లీగల్ టీమ్‌కు అనుమతి లేదంటూ నిలిపి వేశారు. వారిని దించిన తర్వాతే ఆఫీస్‌లోకి రావాలన్నారు. అయితే లీగల్ టీమ్ ఉంటే అభ్యంతరం ఏంటంటూ ప్రశ్నించారు. న్యాయ వాదుల సమక్షంలోనే విచారణ జరగాలన్నారు. పోలీసులపై నమ్మకం లేదు కాబట్టే లాయర్లతో వచ్చానన్నారు. లీగల్ టీమ్‌తో రావద్దని నోటీసుల్లో ఉందా, ఉంటే చూపించాలని పోలీసు అధికారులను ప్రశ్నించారు.



## రైతు భరోసాపై నాట్లు వేస్తున్న కూలీల నిరసన

**వరంగల్ డిక్లరేషన్ పత్రాలను దహనం చేసిన కూలీలు**

వనపర్తి,నేటి ఫోకస్ న్యూస్ జనవరి6

రైతు భరోసాపై కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుంచి ఆందోళనలు మొదలయ్యాయి. తాజాగా వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామంలో మహిళా కూలీలు నాట్లు వేస్తున్న నిరసన వ్యక్తం చేశారు. 'రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయాం. మహిళకు రూ.2,500 ఇస్తామంటే గంప గుత్తగా ఓట్లు వేశాం. కానీ కేసీఆర్ హయాంలో వచ్చే రైతు బంధును బొందపెట్టి మానోట్లో మట్టి కొట్టారు' అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి ?15,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. సంపూర్ణ రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చేవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం పెద్దగూడెం చౌరస్తాలో రైతులు వరంగల్ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ ఆ హామీల పత్రాలను భోగిమంటల్లో వేసి కాల్చి తమ నిరసన వ్యక్తం చేశారు.

## సంగారెడ్డి జిల్లాలో దారుణం

**సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య**

సంగారెడ్డి, నేటి ఫోకస్ న్యూస్ జనవరి6

సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. సందీప్, కీర్తి అనే దంపతులు కుటుంబ కలహాలతో విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## బస్తర్‌లో జర్నలిస్టు హత్య.. హైదరాబాద్‌లో నిందితుడి అరెస్టు

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి6

ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్ జిల్లాలో జరిగిన జర్నలిస్టు ముకేశ్ మర్డర్ కేసుతో లింకున్న వ్యక్తిని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఆ హత్య కేసులో అతన్ని ముఖ్య అనుమానితుడిగా భావిస్తున్నారు. బీజాపూర్ పోలీసు శాఖకు చెందిన సిట్ బృందం అతన్ని అరెస్టు చేసింది. సురేశ్ చంద్రాకర్ సోదరులైన రితేశ్ చంద్రాకర్, దినేశ్ చంద్రాకర్, మహేంద్రను అరెస్టు చేసినట్లు బస్తర్ పోలీసులు తెలిపారు. రితేశ్‌ను రాయ్‌పూర్‌లో.. దినేశ్, మహేంద్రలను బీజాపూర్‌లో అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో మరింత లోతుగా గాలింపు చేస్తున్నామన్నారు. జర్నలిస్టు ముకేశ్ చంద్రాకర్ మర్డర్ కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు సురేశ్‌ను అరెస్టు చేసినట్లు బీజాపూర్ సిట్ ఇంచార్జీ మయాంక్ గురుజార్ తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి అరెస్టు చేసినట్లు చెప్పారు.

## భువనేశ్వర్‌లో పెద్ద ఎత్తున ఆందోళన

**బీజేపీ సర్కారుపై బీజేడీ ఆగ్రహం**

భువనేశ్వర్,,నేటి ఫోకస్ న్యూస్ జనవరి6

ఒడిశా ప్రభుత్వ తీరుపై ప్రతిపక్ష బీజేడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల సందర్భంగా అధికారమే లక్ష్యంగా ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన బీజేపీ.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడింది. ద్రవ్యోల్బణం పెరుగుతున్నా ప్రభుత్వానికి పట్టడంలేదని, నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయడం ప్రభుత్వానికి చేతగావడం లేదని ఆరోపించింది. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బీజేడీ పెద్ద ఎత్తున ఆందోళనకు తెరతీసింది. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో సోమవారం ప్రతిపక్ష బీజేడీ శ్రేణులు భారీగా గుమిగూడాయి. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు భారీ బహిరంగసభను ఏర్పాటు చేశాయి.